# అవతార్ మెహెర్ బాబా పర్పెచ్యువల్ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్


కింగ్స్ రోడ్, పోస్ట్ బ్యాగ్ నెం. 31 అహ్మద్‌నగర్, మహారాష్ట్ర – 414001

టెలిఫోన్ నెం (0241)  2343666, 23437093 అహ్మద్‌నగర్, 2548777, మెహెరాబాద్ ఆఫీస్

ఇమెయిల్: ambppct.anr@gmail.com


ఫరమ్‌రోజ్ జె.మిస్త్రీ తేది. 22 అక్టోబర్ 2023

అధ్యక్షులు(చైర్మన్)

ప్రియతమ అవతార్ మెహెర్ బాబాలో ప్రియ సోదర సోదరీమణులారా,

ప్రియతమ మెహెర్ బాబా యొక్క 55వ అమరతిథి 2024వ సంవత్సరం బుధవారం జనవరి 31వ తేదీన జరుగుతుంది. 55వ అమరతిథి (అవతార్ మెహెర్ బాబా దర్శన వార్షికోత్సవం) జనవరి 30, 2024 మధ్యాహ్నం 12 గంటల నుండి ఫిబ్రవరి 1 వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు రెండు రోజులు జరుగుతుంది. ప్రధాన ఉత్సవం ఎప్పటిలాగే జనవరి 31వ తేదీన ఉంటుంది.

**అహ్మద్‌నగర్ జిల్లా, ఆరంగావ్ గ్రామ శివారులోని మెహెరాబాదులో జరిగే ఈ 55వ అమరతిథి వేడుకలకు అందరినీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాం.**

## మౌనం పాటించడం

అమరతిథి రోజున మధ్యాహ్నం 12 గంటల నుండి 12 గంటల 15 నిమిషాల వరకు ప్రియతమ అవతార్ మెహెర్ బాబా సమాధి చెంత 15 నిమిషాల మౌనం పాటించడం అత్యంత ప్రాధాన్యత గల అంశం. కానీ కొందరు యాత్రికులు, బహుశా క్రొత్తగా వచ్చినవారు ఈ విషయం తెలియక ఆ సమయంలో మెహెరాబాదులో తిరుగుతుండడం గమనించడం జరిగింది. అందువల్ల అందరూ ప్రేమికులు ఆ సమయంలో సమాధి చెంతనే ఉండి మౌనంలో పాల్గొనాలనే విషయాన్ని అన్ని కేంద్రాల వారు వారితో వచ్చే యాత్రికులకు స్పష్టంగా చెప్పి, వారందరూ మౌనంలో పాల్గొనేలా చేయడం అత్యావశ్యకం.

## A) దర్శనం

1) అమరతిథి సందర్భంగా జనవరి 30వ తేదీ ఉదయం 6 గంటల నుండి ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు అవతార్ మెహెర్ బాబా సమాధిలోని పాలరాయి ముంగిట ఒక కర్ర చట్రం ఉంచబడుతుంది. పాలరాతిపై తల ఆన్చి మోకరిల్లడానికి బదులు యాత్రికులు సమాధిలోనికి వెళ్లి కర్ర చట్రం వద్ద నిలబడి పాలరాతిని చేతితో స్పృశించి దర్శనం చేసుకోవాలి.

2) క్యూ టోకెన్ పద్ధతి: 2024 జనవరి 31 రోజు అమరతిథి దర్శనానికి క్యూటోకెన్ పద్ధతినే ఈ సంవత్సరం కూడా కొనసాగిస్తున్నాం.

**యాత్రికులు వారి టోకెన్ నెంబర్ బోర్డుపై ప్రదర్శింపబడినప్పుడే దర్శనానికై క్యూలో చేరాలి.**

ప్రియతమ మెహెర్ బాబా దర్శనం సమాధి లోపల అమరతిథి సందర్భంగా ఏర్పాటు చేయబడిన ప్రత్యేక క్యూ లైన్ పద్ధతిని అనుసరించి ఏర్పాటు చేయడమైనది. అయినా అమరతిథి రోజు ఉండే యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దర్శనం అయినంత త్వరలో చేసుకోవాలని, జనవరి 31 అమరతిథి రోజు ఒకేసారి దర్శనం చేసుకోవాలని యాత్రికులను కోరడమైనది.

B) **వసతి ఏర్పాట్ల గురించి**

ప్రతి సంవత్సరం దిగువ మెహెరాబాదులో, క్రొత్త పరిసరం (న్యూసైట్), యాత్రికుల విద్యా ప్రాంగణం(PES) మొదలగు విభిన్న స్థలాల్లో భారతదేశం నలుమూలల నుండి వచ్చిన 18,000 మందికి వసతి సౌకర్యం కల్పించబడుతున్నది. ఇప్పుడు మహమ్మారి తగ్గుముఖం పట్టడంతో, యాత్రికులు అధిక సంఖ్యలో వస్తారని భావించడమైనది. అలా వచ్చే వారి సంఖ్యను ముందుగానే తెలుసుకొని వారికి తగు వసతి సౌకర్యాలు కల్పించడానికి వీలుగా **బాబా ప్రేమికులందరూ వసతి కోసం చేసే అర్జీలను 2024 జనవరి 7వ తేదీలోగా పంపించవలసినదిగా కోరుతున్నాము**.

1) మెహెరాబాదులో అమరతిథి రోజుల్లో వసతి కావాలని కోరుకునే యాత్రికులు, ఒక్కొక్కరికి **రూ 50/-** చొప్పున, అమరతిథి డొనేషన్ అని పిలువబడే పద్దుకు నేరుగా ట్రస్టుకు పంపించవచ్చు. **ఏడు సంవత్సరాలకు పైబడిన పిల్లలకు ఈ డొనేషన్ పంపించాలి. ఏడు సంవత్సరాలలోపు వయసు గల పిల్లలకు వసతి ఉచితం**. ఈ అమరతిథి డొనేషన్ మనియార్డర్ ద్వారా పంపవచ్చును.

2) అమరతిథి రిజిస్ట్రేషన్ డొనేషన్లను ఈ క్రింది సూచించిన పద్ధతుల్లో దేనినైనా అనుసరించి పంపవచ్చు.

   a) AMBPPCT యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లింపు: అమరతిథి రిజిస్ట్రేషన్ డొనేషన్లను ఎ. యమ్. బి. పి. పి. సి. టి యాప్(AMBPPCT App) ద్వారా ఆన్‌లైన్‌లో పంపవచ్చు. ఆ యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకుని లేదా బ్రౌజర్ ద్వారా https://meherbabaapp.com ద్వారా యాప్‌ను చేరుకోవచ్చు. ఆ యాప్‌ను తెరచి అమరతిథి 2024 డొనేషన్స్ లోకి వెళ్లి, గూగుల్ లేదా మీ వ్యక్తిగత ఈమెయిల్ అకౌంట్ ద్వారా లాగిన్ అవ్వాలి. క్రెడిట్ కార్డు, లేదా UPI ఆన్‌లైన్ అకౌంట్ ద్వారా చెల్లించవచ్చు. అలా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తికాగానే మీకు పూర్తి అయినట్లు ధ్రువీకరించే సందేశం, మీ మొబైల్ ఫోన్‌కు ఒక టోకెన్ నెంబర్ పంపబడతాయి. మీరు డొనేషన్ రసీదు యొక్క సాఫ్ట్ కాపీని ప్రింట్ చేసి తీసుకోవచ్చు. మెహరాబాదుకు చేరుకున్న తర్వాత ఆ సందేశాన్ని కానీ ప్రింటెడ్ సాఫ్ట్ కాపీని గాని చూపించి అమరతిథి టోకెన్లు తీసుకోవచ్చు. పురుషులు, స్త్రీల సంఖ్యను మార్చుకొనే వీలు 2024 జనవరి 7వ తేదీ వరకు కల్పించబడింది.

ఆన్‌లైన్ ద్వారా చేసే చెల్లింపులు 2024 జనవరి 7వ తేదీ వరకు మాత్రమే అనుమతించబడతాయి.

ఆన్‌లైన్ చెల్లింపులకు సంబంధించిన ఏ విషయం గురించైనా ఫోన్ నెంబర్ **9000001527** కు వాట్సాప్ మెసేజ్ ద్వారా సందేశం పంపి తెలుసుకోవచ్చు.

b) మనియార్డర్: అమరతిథి డొనేషన్ మనియార్డర్ ద్వారా ఈ దిగువ చిరునామాకు పంపవచ్చును.

అమరతిథి డొనేషన్స్

అవతార్ మెహెర్ బాబా పి.పి.సి ట్రస్టు,

కింగ్స్ రోడ్, పోస్ట్‌బ్యాగ్ నెంబర్. 31

అహ్మద్‌నగర్ (M.S) 414001

ఈరోజుల్లో పోస్టాఫీస్ వారు డబ్బులు ఎలక్ట్రానికల్ మాధ్యమంలో మనియార్డర్లు పంపుతున్నందున, మనియార్డర్ పంపేవారు వ్రాసే సందేశం వివరాలు ట్రస్టుకు పంపబడవు. అంటే స్త్రీ పురుషుల సంఖ్యను (ఏడు సంవత్సరాల పిల్లలతో) తెలిపే సందేశం ట్రస్టుకు చేరదు. అందువల్ల మనియార్డర్లు పంపేవారు **మనియార్డర్ ఫారంలో వారి పేరు క్రింద (.... పురుషులు+.... స్త్రీలు) సంఖ్యతో సహా వ్రాసి వారి చిరునామా మరియు మొబైల్ నెంబర్ వ్రాయాలి.**

**యాత్రికులు తమ పూర్తి పేర్లు, చిరునామాలు మరియు మొబైల్ నెంబరును మనీ ఆర్డర్ ఫారాలపై పెద్దబడి అక్షరాల్లో ఇవ్వడం ఖచ్చితంగా చాలా అవసరం**. మనీ ఆర్డర్ అక్నాలెడ్జ్‌మెంట్ రసీదు లేదా ఎంఒ రసీదును మెహెరాబాద్ కు తీసుకురావాలని గుర్తుంచుకోవాలి. 2024 జనవరి 30న మెహెరాబాద్‌కు చేరుకున్న తర్వాత ట్రస్ట్ నుంచి ఎంక్వైరీ ఆఫీస్ లేదా సబ్ ఎంక్వైరీ కార్యాలయంలో ఎంట్రీ టోకెన్లు పొందవచ్చు.

c) బ్యాంకు డిమాండ్ డ్రాఫ్ట్(DD): అవతార్ మెహెర్ బాబా పి. పి. సి. ట్రస్ట్ పేరుతో పంపే బ్యాంకు డ్రాఫ్ట్(DD) స్వీకరించడానికి, దానితో ఒక లేఖను స్త్రీ, పురుషులు, పిల్లల సంఖ్యను ఆ డబ్బు "అమరతిథి డొనేషన్స్" కోసమే పంపబడుతున్నట్లు వ్రాసి పంపాలి. ఆ డీ.డీలు పంపేవారు వారి చిరునామా మరియు మొబైల్ నెంబర్‌ను ఆ లేఖలో వ్రాయాలి.

**ముఖ్య గమనిక:**

అలా వసతి సౌకర్యం కోసం పంపే అర్జీలలో ఆ డబ్బు **అమరతిథి డొనేషన్స్** కోసం పంపబడుతున్నది అనే విషయం స్పష్టంగా వ్రాయాలి. వ్రాయకపోతే ఆ డబ్బు ట్రస్ట్‌కు పంపిన డొనేషన్‌లాగా స్వీకరించబడితే, అమరతిథికి మెహరాబాదులో వసతి సౌకర్యం వారికి ఏర్పాటు చేయబడదు.

**ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోకుండా మెహెరాబాదులో జనవరి 30 లేదా 31 రోజున ఎంక్వయిరీ ఆఫీసులోనే డబ్బు చెల్లించి టోకెన్లు పొందగోరే వారు రూ 50/–లు అధికంగా చెల్లించి మొత్తం రూ 100/– ప్రతి ఒక్కరికీ అమరతిథి డొనేషన్ క్రింద చెల్లించవలసి ఉంటుందని గమనించగలరు.**

3) వంటగదుల సదుపాయం: బృందాలుగా వచ్చే యాత్రికులు వారి భోజనాలు వారే వండుకోదలుచుకుంటే క్రొత్త ప్రాంగణంలో (న్యూసైట్‌లో) వంటగదులు సౌకర్యం కల్పించబడుతుంది. కాబట్టి వంట గదులు సౌకర్యం కావాలనుకునే బృందాల వారు జాల్. పి. దస్తూర్‌కు అవతార్ మెహర్ బాబా పి. పి. సి. ట్రస్ట్ చిరునామాపై, కింగ్స్ రోడ్, పోస్ట్ బ్యాగ్ నెంబర్ 31, అహ్మద్‌నగర్ (M.S) 414001 కు 2023 డిసెంబర్ చివరి వారంలో చేరేలాగా లేఖ వ్రాయాలి. అలా వంటగదులు కోరే బృందాల వారు, వారి వసతి కోసం అమరతిథి డొనేషన్స్ చెల్లించే సమయంలో **వారికి క్రొత్త ప్రాంగణం(న్యూసైట్)/ యాత్రికుల విద్యా ప్రాంగణం(PES) (న్యూ న్యూసైట్) లో వసతి సౌకర్యం కావాలని సూచించాలి**. వారి కోసం ప్రత్యేక ప్రవేశ టోకెను తయారు చేసి ఇవ్వబడును. వారు మెహెరాబాదుకు చేరుకున్న వెంటనే న్యూ సైట్లో గల సబ్ ఎంక్వయిరీ ఆఫీసులో ప్రత్యేక ప్రవేశ టోకెన్లు మరియు వంటగది నెంబర్లు తీసుకోవాలి.

4) పరుపులు: పరుపులు ఇచ్చే కాంట్రాక్టర్ జనవరి 30వ తేదీ ఉదయం పరుపులు ఇచ్చి ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట వరకు తిరిగి తీసుకుంటాడు. **ముందుగా అడ్వాన్స్‌గా డబ్బు పంపే అవసరం లేదు.**
పరుపులు ఇచ్చే సమయంలోనే రూ. 100/– డిపాజిట్‌గాను రూ.80/– అద్దెగాను తీసుకొని పరుపులు తిరిగి ఇచ్చినప్పుడు డిపాజిట్ తిరిగి ఇచ్చేస్తాడు.

5) 1958వ సంవత్సరంలో జరిగిన సహవాసులో బాబా ఇచ్చిన ఆదేశాలను అనగా స్త్రీ పురుషులు వారికి ఏర్పాటు చేసిన బసలలోనే ఉండాలని, ఇతరుల బసలలోనికి వెళ్ళరాదని, అక్కడ విశ్రమించరాదని చెప్పిన నియమాలను మరొక్కసారి గుర్తు చేయడమైనది. యాత్రికులు ఈ విషయంలో యాజమాన్యంతో ప్రేమపూర్వకంగా సహకరించాలి. మరియు ఈ నిబంధనలను, బాబా ఇచ్చను పాటించడంలో విఫలులైన వారిని హెచ్చరించే హక్కు యాజమాన్యం వారికి ఉంటుంది.
ఎప్పటిలాగే స్త్రీ పురుషులకు వసతి సౌకర్యం వేరుగానే మెహెరాబాదులో ఏర్పాటు చేయబడుతుంది. అందువల్ల మెహెరాబాదుకు చేరుకోకముందే ఒకే కుటుంబంలోని స్త్రీలు, పురుషులు తమ తమ బ్యాగులు, బెడ్డింగులు వేరుగా సర్దుకొని తెచ్చుకోవాలని సూచించడమైనది.

C) **రాకపోకల గురించి**

1) యాత్రికులు మెహెరాబాదుకు 30 జనవరి 2024 ఉదయం 6 గంటలకు ముందు రాకూడదు. అలాగే ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు మెహెరాబాదు నుండి వెళ్లిపోవాలి.

2) ఇతర ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సుల్లో, కార్లలో అద్దెకు తెచ్చుకున్న టాక్సీలలో వచ్చేవారు న్యూ సైట్లో, దిగువ మెహెరాబాదులో, యాత్రికుల విద్యాకేంద్రం వద్ద ఏర్పాటు చేయబడిన పార్కింగ్ జోన్స్‌లోనే పెట్టుకోవాలని కోరడమైనది. వాహనాలను మెహెరాబాదు కొండపైకి తీసుకొని వెళ్లరాదు. ఎందుకంటే ఆ స్థలం ట్రస్ట్‌కు చెందిన వాహనాలకు మాత్రమే పరిమితం చేయబడింది.

3) ప్రభుత్వ రవాణా వాహనాల్లో, బస్సుల్లో, రైళ్లలో వచ్చే యాత్రికులు మెహెరాబాదుకు రావడం, పోవడానికి సంబంధించిన ఈ క్రింది వేళల సరళిని గమనించగలరు.

D) <u>రవాణా ఏర్పాట్లు గురించి</u>

1) రాష్ట్ర రవాణా సంస్థ అధికారులను అహ్మద్‌నగర్ రైల్వేస్టేషన్, సిటీబస్టాండ్ల నుండి మెహెరాబాదుకు మరియు మెహెరాబాదు నుండి తిరుగు ప్రయాణానికి బస్సులను జనవరి 30, 31 మరియు ఫిబ్రవరి 1వ తేదీల్లో నడుపవలసిందిగా కోరబడును.

2) బాబా బ్యాడ్జీలను ధరించిన వాలంటీర్లు, అహ్మద్‌నగర్ రైల్వే స్టేషన్ మరియు బస్ స్టాండ్లలో ఉంటారు. మెహెరాబాదుకు వెళ్లే యాత్రికులకు సహకరించి సహాయం చేస్తారు.

3) అహ్మద్‌నగర్‌లో తారక్‌పూర్ ప్రాంతంలో ఇంకొక బస్టాండ్ ఉంది కానీ యాత్రికులు సిటీ బస్టాండ్‌లోనే దిగిపోవాలి.

**<u>2024 జనవరి 30 రోజు – మంగళవారం:</u>**

- రైళ్లు వచ్చే సమయాలను అనుసరించి రాష్ట్ర రవాణా సంస్థ బస్సులు ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అహ్మద్‌నగర్ రైల్వే స్టేషన్ నుండి మెహెరాబాదుకు నడుపబడును.
- అహ్మద్‌నగర్ ఎస్. టి. బస్టాండ్ నుండి మెహెరాబాదుకు బస్సులు ఉదయం 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు నడుపబడును.

**<u>2024 జనవరి 31– బుధవారం:</u>**

- రాష్ట్ర రవాణా బస్సులు అహ్మద్‌నగర్ బస్టాండ్ నుండి రైల్వే స్టేషన్ మీదుగా మెహెరాబాదుకు ఉదయం 6 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు నడుపబడుతాయి.
- రాష్ట్ర రవాణా బస్సులు మెహెరాబాదు నుండి అహ్మద్‌నగర్ రైల్వే స్టేషన్ మరియు ఎస్. టి. బస్టాండ్లకు మధ్యాహ్నం 12:30 నుండి రాత్రి 10 గంటల వరకు నడుపబడతాయి.

**<u>2024 ఫిబ్రవరి ఒకటవ తేదీ– గురువారం:</u>**

- రాష్ట్ర రవాణా బస్సులు మెహెరాబాదు నుండి అహ్మద్‌నగర్ రైల్వే స్టేషన్ మరియు ఎస్. టి. బస్టాండ్లకు ఉదయం 5:30 గంటల నుండి నడపబడుతాయి.

## E) కార్యక్రమాలు – అమరతిథి కార్యక్రమాలలో పాల్గొనే అవకాశానికి అభ్యర్థన

వేదిక – మెహెరాబాదు కొండపైనున్న ప్రియతమ మెహెర్ బాబా సమాధి ఆలయం(టూంబ్),

అహ్మద్‌నగర్(M.S), ఇండియా – ఆంఫీథియేటర్

భారతదేశంలోనూ మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న బాబా ప్రేమికులు, బాబా కేంద్రాల వారు 55వ అమరతిథి కార్యక్రమాలలో భజన గీతాలు, నాటిక, సాంప్రదాయ నృత్యాలు మొదలగునవి ప్రదర్శించదలచుకున్న వారు ఈ క్రింద ఇచ్చిన సూచనలను అనుసరించి **ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోవాలి**(కార్యక్రమంలో వ్యక్తులు స్వయంగా పాల్గొనాలి; అందువల్ల వీడియోలు పంపకూడదు అని అందరూ గమనించాలి).

1) 55వ అమరతిథి కార్యక్రమాల్లో పాల్గొనడానికి అవకాశం కోసం **Amartithi 2024 Programme Participation Form** అనే లింక్ పై క్లిక్ చేయండి. ఈ లింక్ ట్రస్ట్ వెబ్‌సైట్లో https://avatarmeherbabatrust.org/events/ లో కూడా చూడవచ్చును.
2) లింక్ తెరచుకొని పేరు, ప్రదర్శించే కార్యక్రమ వివరాలు, సంప్రదింపులకై కావలసిన సమాచారాన్ని కోరే ఒక నమూనా (ఫారం) కనబడుతుంది. దయచేసి ఆ వివరాలను ఇచ్చి, **సబ్మిట్**(SUBMIT) బటన్ ను నొక్కండి. అలా సమర్పించిన దానికి బదులుగా శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరి, ట్రస్టీ, అమరతిథి కార్యక్రమాల సంధానకర్త నుండి మీ అభ్యర్థనను స్వీకరించినట్లు మీకు ఇ-మెయిల్ వస్తుంది.
3) ఆ ఫారానికి సంబంధించి ఏదైనా సహాయం కావాలనుకుంటే amartithihelpdesk@gmail.com లేదా ఫోన్ నెంబర్ +91 74477 66580 లేదా +91 74477 66585 ను సంప్రదించండి.
4) మీరు ఆ ఫారం పూర్తి చేయలేని పక్షంలో దయచేసి మీ వివరాలను ఈమెయిల్ ద్వారా mkamartithi@gmail.com కు గాని లేదా శ్రీ మెహెర్‌నాథ్ బి కల్చూరికి అవతార్ మెహెర్ బాబా పి. పి. సి. ట్రస్ట్, కింగ్స్ రోడ్, పోస్ట్ బాక్స్ నెంబర్-31, అహ్మద్‌నగర్-414001(M.S) చిరునామా పై లేఖ వ్రాయండి.
5) **అభ్యర్థనలు స్వీకరించే ఆఖరి తేదీ డిసెంబర్ 20 2023**: అందిన అభ్యర్థనలను, ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని కార్యక్రమంలో చేర్చడం జరుగుతుంది. ఇవ్వబడిన సమయాన్ని వినియోగించుకోవాలని, మార్పులు వీలుకాదని కోరవద్దని, పాల్గొనే ప్రేమికులను ప్రేమతో కోరడమైనది. ఆలస్యంగా అందిన అభ్యర్థనలను అంగీకరించడం వీలుకాదని గమనించాలి. మీకు ఇవ్వబడిన కార్యక్రమపు అవకాశాన్ని, సమయాన్ని ధ్రువీకరించండి. దానిని ట్రస్ట్ వెబ్‌సైట్ https://www.avatarmeherbabatrust.org పైన అమరతిథికి ముందుగా లేదా అమరతిథి సమయంలో నోటీస్ బోర్డ్‌లోచూడగలరు. **అన్ని వివరాలతో కూడిన కార్యక్రమాల పట్టికను మెహెరాబాదులోని విభిన్న ప్రదేశాల్లో బోర్డుపై పెట్టి ప్రదర్శించబడునని దయచేసి గుర్తించండి.**

## F) జనవరి 31వ తేదీ రోజు సమాధి వద్ద ప్రసాద వితరణ

వండిన ఏ వంటకం కాకుండా కాగితాలలో ప్యాక్ చేసిన పొడి పదార్థాలనే సమాధి ప్రాంగణంలో ప్రసాదంగా పంచడం అనుమతించబడుతుంది. అలా ప్రసాదంగా పంచదలుచుకున్న కేంద్రాలు, వ్యక్తులు ముందుగా శ్రీ రమేష్ జంగలే, ట్రస్టీ గారికి వారెలాంటి ప్రసాదాలు పంచదలుచుకున్నారో వివరాలతో తెలియజేయాలి. రమేష్ జంగలే గారు ప్రసాదాలను వారు ఏ సమయంలో పంచాలో సూచిస్తారు. ఎందుకంటే అన్ని ప్రసాదాలు ఒకేసారి కాకుండా రోజంతా సమానంగా పంచబడేలా ఏర్పాటు చేయబడుతుంది. **అమరతిథి రోజున చివరి నిమిషంలో వచ్చిన అభ్యర్థనలు పరిగణనలోకి తీసుకోబడవని దయచేసి గమనించండి.**

## G) ఇతర విషయాలు

1) నీటిని పొదుపుగా వాడుకోవాలని మెహెరాబాద్ యాజమాన్యం అందరు యాత్రికలను అభ్యర్థిస్తున్నది. స్నానాలకు వేడి నీళ్లు జనవరి 30 రోజు రాత్రి 11 గంటల నుండి 31 జనవరి ఉదయం 7 గంటల వరకు సరఫరా చేయబడుతాయి.
2) సమాధి పరిసరాల్లో ఉండే ప్రేమికులు సమాధి పవిత్రతను భద్రంగా ఉంచేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరడమైనది.
3) ఫిబ్రవరి ఒకటవ తేదీ రోజు కొండపైన జరిగే కార్యక్రమాల్లో పాల్గొనడానికి వెళ్లే ప్రేమికులు వారి సామానులను, బ్యాగులను, దిగువ మెహెరాబాద్ టెంట్లలో, హాస్టళ్ళల్లో ఉండేవారు హాస్టల్–బి లోను, న్యూ సైట్లో ఉండేవారు టెంట్–ఎఫ్ లోను పెట్టుకొని, టెంట్లు లేదా హాస్టళ్ళలోని వారి స్థలాన్ని ఖాళీ చేసి వెళ్ళాలి. వెళ్లిపోయే ముందు అలా ఉంచిన వారి సామాన్లను, బ్యాగులను అక్కడి నుండి తీసుకొని వెళ్ళాలి.
4) అమరతిథి సమయంలో, పోలీసు వారున్నా, రక్షణ ఏర్పాట్లు చేయబడినా కొన్ని దొంగతనాలు జరుగుతున్నాయి. అందువల్ల యాత్రికులు వారి చెంతనున్న విలువైన వస్తువులు, ముఖ్యంగా పర్సులు, పోచ్‌లు, బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్లు, కెమెరాలు మొదలగు వాటిపట్ల అప్రమత్తతో జాగరూకులై ఉండాలని కోరడమైనది.
5) వారి భద్రత కోసం యాత్రికులు ఎల్లప్పుడూ వారికి ఇవ్వబడిన బ్యాడ్జీలను ధరించి ఉండాలని కోరడమైనది. బ్యాడ్జీ లేని వారిని పరిశీలించి, ప్రశ్నించడానికి వాలంటీర్లను నియమించడమైయినది.
6) దిగువ మెహెరాబాద్‌లో, న్యూసైట్లో, యాత్రికుల విద్యా కేంద్రంలో, మెహెరాబాదు కొండపైన తినుబండారాలు, భోజనం తయారు చేసి విక్రయించే కొట్లు(స్టాల్స్) 2024 ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం వరకు ఉంటాయి.

7) 2024 జనవరి 28వ తేదీ నుండి ఫిబ్రవరి 4వ తేదీ వరకు మెహెరాజాద్ మూసివేయబడుతుంది. అంటే అమరతిథి రోజులు 2024 జనవరి 30 నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకు గల 3 రోజులు మెహెరాజాద్ మూసివేయబడి ఉంటుంది. అందువల్ల యాత్రికులు ఆ రోజుల్లో ఏ కారణంతోనైనా మెహెరాజాదుకు వెళ్ళకూడదు. యాత్రికుల సందర్శనకు మెహెరాజాద్ మళ్ళీ 2024 ఫిబ్రవరి 4వ తేదీన ఆదివారం రోజు తెరవబడుతుంది.

దయచేసి అమరతిథి కార్యక్రమాల ఈ సమాచారాన్ని మీ ప్రాంతంలోని అవతార్ మెహెర్ బాబా ప్రేమికుల అందరికీ తెలియజేయండి.

**అవతార్ మెహెర్ బాబా కి జై!!!**

♥

అవతార్ మెహెర్ బాబా ప్రేమ మరియు సేవలో,



ఫరమ్‌రోజ్. జే. మిస్త్రీ,

అధ్యక్షులు(ఛైర్మన్)

సూచన: అమరతిథి కార్యక్రమాలు, ఏర్పాట్లు గురించి ట్రస్ట్ ఆఫీసుతో ఎలాంటి సంప్రదింపులు జరిపే అవసరం లేదు.

**పంపించేవారు(From):** **అవతార్ మెహెర్ బాబా పర్పచ్యువల్ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్,**

కింగ్స్ రోడ్డు, పోస్ట్ బ్యాగ్ నంబర్. 31

అహ్మద్‌నగర్-414001(M.S) ఇండియా.

బుక్ పోస్ట్ (ప్రింటెడ్ బుక్‌లెట్) 55వ అమరతిథి

To________________________________________

_________________________________________

_________________________________________

_________________________________________